

చివ్వెంల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షాతిరేకం

## కొత్త హామీలపై జిల్లా వ్యాప్తంగా సంబురాలు

సూర్యాపేట, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. మూడో సారి అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే అనేక సంక్షేమ పథకాలను ప్రకటించడం పట్ల ఆయా వర్గాలు సంతోషం వెలుబుచ్చాయి. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సంబురాలు జరుపుకొన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. కొన్నిచోట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.



ఆత్మకూర్.ఎస్ : నెమ్మికల్‌లో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



వేములపల్లి మండల కేంద్రంలో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



దేవరకొండ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తల సంబురాలు



నకిరేకల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ రామన్నపేటలో పటాకులు కాల్చుతున్న ఆ పార్టీ శ్రేణులు



దామరచర్లలో సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



శాలిగౌరారం : చిత్తలూరులో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



కట్టంగూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సంబురాలు